**Publication : Eenadu** **Date : Saturday, 9th November, 2013**
**Edition : Visakhapatnam**

# వ్యాపార విస్తరణకు ప్రణాళికలు

## ఐఎఫ్ఎల్ఐసీ సీఈఓ నందగోపాల్



ఈనాడు, విశాఖపట్నం : జీవిత బీమా వ్యాపార విస్తరణకు మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని'ఇండియా ఫస్టు లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ' (ఐఎఫ్ఎల్ఐసీ) ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) డాక్టర్ పి.నందగోపాల్ తెలిపారు. సంస్థను ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రాబ్యాంకు, ఇతర ప్రాంతీయ బ్యాంకుల సాయంతో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటివరకు 1.60 మిలియన్ కుటుంబాలకు జీవితా బీమా సౌకర్యాన్ని కల్పించి రూ.7,500 కోట్ల ప్రీమియం సాధించామన్నారు. గత ఏడాది రూ.1300 కోట్ల వ్యాపారం, ఈ ఏడాది సెప్టెంబరు వరకు రూ.800 కోట్ల వ్యాపారాన్ని సాధించినట్లు తెలిపారు. ఏడాది చివరి నాటికి రూ.1500 కోట్లకు చేరుతామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో ప్రస్తుతం ఉన్న శాఖలను విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగా మరో నాలుగు శాఖలు ఏర్పాటయ్యే వీలుందన్నారు. మైక్రో బీమాతో రూ.10 నుంచి కూడా ప్రీమియం ప్రారంభించే అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. 48 గంటల్లో 90 శాతం క్లయింలు పరిష్కరించిన ఘనత తమ సంస్థకే దక్కిందన్నారు. సీఈఓతో పాటు మరో యాజమాన్య ప్రతినిధి వెంకట్ రంగయ్య కూడా పాల్గొన్నారు.